ఆలయ నిర్మాణానికి రూ.98వేల విరాళం

దుండిగల్, డిసెంబర్ 13: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురానగర్‌కాలనీలో నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి నిజాంపేట్ శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన మేడ శ్రీనివాసరావు శుక్రవారం రూ.98వేలు విరాళంగా అందజేశారు. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ ప్రతినిధులు మేడ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రావు, రాంబాబు, హన్మంత్‌రావు, అప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నిజాంపేట్‌లో కార్మికుల సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ నేతలు

దుండిగల్, డిసెంబర్ 13: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి నెలకు రూ.26వేల జీతం చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజాంపేట్ వార్డు కార్యక్రమం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆశీ యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి కనీస వేతనం రూ.26వేలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేయడానికి ఆస్పత్రి సిబ్బంది ఫ్రీ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఐటీయూసీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పాలబిందెల శ్రీనివాస్, అధ్యక్షుడిగా ఆశీ యాదయ్య, కార్యదర్శిలుగా బి.దుర్గయ్య, ఉపాధ్యక్షులుగా నర్సమ్మ, భాగ్యమ్మ, సహాయ కార్యదర్శులుగా అమృతమ్మ, యాదమ్మ, లక్ష్మి, నాగమ్మ, శ్రీను, నాగయ్య, కృష్ణ, లక్ష్మినారాయణ తదితరులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

సీబీఆర్‌నగర్‌లో జడ్పీహెచ్‌ఎస్.. శుభదాయకం

పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, డిసెంబర్ 13: బాలానగర్ డివిజన్ పరిధి చెరబండరాజునగర్‌లో సీఎస్ఆర్ ఫండ్‌లో భాగంగా గ్లాండ్ ఫార్మా పరిశ్రమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నిర్మించడం శుభదాయకమని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సైట్ సూపర్ వైజర్ వంశీతో కలిసి నిర్మాణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలానగర్ డివిజన్‌కు చెందిన నిరుపేద ప్రజలకు మెరుగైన సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాల అందుబాటులోకి రావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదగిరి, ఓదయ్య, స్వాతి, ఆర్ శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేంకుమార్, రామచంద్రచారి, రాజు, సోఫీ తదితరులు పాల్గొన్నారు.

రేపు కేపీహెచ్‌బీ కాలనీలో ఉచిత వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 13: కేపీహెచ్‌బీ కాలనీ శ్రీమంజు వైద్యశాల, శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కట్టా నర్సింగరావు ఓ ప్రకటనలో తెలిపారు. రేపు (ఆదివారం) కేపీహెచ్‌బీ కాలనీలోని రమ్యా గ్రౌండ్‌లో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు ఉచిత వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు. శ్రీమంజు వైద్యశాల డాక్టర్ల పర్యవేక్షణలో బీపీ, షుగర్, జనరల్ పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. కాలనీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 77779 32772లో సంప్రదించాలని కోరారు.

IN THE COURT OF THE ADDITIONAL COLLECTOR :: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT SHAMIRPET
File No. F1/6564/2015

Between:
Mohammed Nazir Hussain, Son of Late Fakheer Mohammed Madani, R/o. Hyderabad. ...Appellant

And

1. Gottimukkala Suryanarayana Raju, S/o. Somaraju, R/o. I. Bheemavaram (V), West Godavari District, A.P.
2. K.S.N. Raju, S/o. late K.S.N. Raju, R/o. Bheemavaram (V), West Godavari District, A.P.
3. Kothapalli Krishna Murthy, S/o. K.Satyanarayana, D.No. 31-4-14, Andhra Bank Street, Maruthi Nagar, Vijayawada-4, Krishna District, A.P.
4. Smt. Tatineni Annapurna, W/o. late T.Prakash Rao, R/o. Suryaraopet, Vijayawada, Krishna District, A.P.
5. Tatineni Venkata Subba Rao, S/o. T.Rangaiah, R/o. Kapileswarapuram, Pamidimukkala Mandal, Via Vyuru, Krishna District, A.P.
6. Tatineni Rangaiah, S/o. Raghavaiah, R/o. Kapileswarapuram, Pamidimukkala Mandal, Via Vyuru, Krishna District, A.P.
7. Smt. U.K. Durgamma, W/o. Late Suryaprakash Rao, R/o. 6-5-240/5, Sharadadevi Street, Premnagar, Hyderabad-4.
8. Smt. Sree Rama Jaya Devi, W/o. Sri Rama Rao, R/o. Plot No. 4, Laxminagar, Hyderabad-28.
9. Ramayanam Chinna Gurumurthy, S/o. Chinnaiah, R/o. H.No. 7-1-388/P/42, Laxminagar, Saifabad, Hyderabad.
10. Smt. Atluri Annapurna, W/o. Sesha Rao, R/o. Plot No.106, Maruthinagar, Hyderabad.
11. Smt. Avirneni Nirmala Rani, W/o. Ramanjaneya Chowdhary, R/o. Plot No. E-106, Madhuranagar, Hyderabad.
12. Atluri Venkateshwara Rao, S/o. Venkata Kotaiah, R/o. D.No. 67-8-21, Nellorivari Veedi, Patamata, Vijayawada, Andhra Pradesh.
13. A. Srinivas Rao, S/o. Venkata Kotaiah, C/o. P.C. Purnachander Rao, R/o. Plot No. 10, Venugopalnagar, Guntur District, Andhra Pradesh.
14. Gogineni Jagannmohan Rao, S/o. Venkata Subbaiah Gollapally, Nuzvidu Mandal, Krishna District, A.P.
15. Smt. Paruchuri Rani Prameela, W/o. Ramalingeshwara Rao, R/o. Majru Village, Krishna District, A.P.
16. Bodepudi Veerabhadra Rao, S/o. Koteshwara Rao, Panduranga Mahal, Pottiswamy Street, Gandhinagar, Vijayawada, Krishna District, Andhra Pradesh.
17. Smt. V.Vani Padmaja, W/o. V.Srinivasa Rao, H.No. 2-1-135/47, Plot No. 47, Ushodaya Colony, Gajularamaram (V), Quthbullapur (M), Medchal-Malkajgiri District.
18. Mannava Kamala Devi, W/o. Balaiah, R/o. 8-3-231/A/1/87, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad-500 045.
19. Vasireddy Harsha Latha, W/o. Srinivas Rao, R/o. H.No. 8-3-231/A/1/87, Ground Floor, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad-500 045. ...Respondents

Take notice that the Appellant Mohammed Nazir Hussain filed the above Appeal questioning the orders of the Revenue Divisional Officer, East Division, Rangareddy District, Now Malkajgiri Division, Medchal-Malkajgiri District, in File No. J/718/1994, Dt: 16-09-1994. The Hon'ble Court of the Additional Collector, Medchal-Malkajgiri District vide orders Dt: 23-11-2023, in File No. F1/6564/2015 permitted the Appellant to serve the notices on you by way of paper publication and posted the said Appeal under File No. F1/6564/2015 on 21-12-2024.

Hence, you are hereby requested to appear before the Hon'ble Court of the Additional Collector, Medchal-Malkajgiri District either in person or through your counsel, failing which the matter will be decided on merits.

M/s M.V.DURGA PRASAD & S.VENKATESHWARLU,
Advocates
Plot No. 332-B, Road No. 82, Jubilee Hills, Hyderabad-96.

సెల్‌బే స్టోర్స్‌లో సరికొత్త రెడ్‌మీ ఆవిష్కరణ

● లాంచ్ చేసిన సింగర్ మంగ్లీ

సిటీబ్యూరో, డిసెంబర్ 13(నమస్తే తెలంగాణ): గచ్చిబౌలిలోని సెల్‌బే మొబైల్ స్టోర్స్‌లో సరికొత్త 5జి హ్యాండ్సెట్ రెడ్‌మీ నోట్ 14 సిరీస్ ఫోన్‌ను శుక్రవారం ప్రముఖ టాలీవుడ్ సింగర్ మంగ్లీ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మంగ్లీ మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యంత నమ్మకమైన సంస్థ సెల్‌బేలో ఈ కొత్త ఫోన్‌ను లాంచ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. సెల్‌బే ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోమా నాగరాజు మాట్లాడుతూ.. తమ సంస్థ కస్టమర్లకు ఎల్లప్పుడూ కొత్త ప్రొడక్ట్స్ అందిస్తుందన్నారు. లాంచింగ్‌లో పాల్గొన్న షావోమి ఇండియా జోనల్ హెడ్ సయ్యద్ అన్వర్, నేషనల్ ఒలంపిక్స్ హాకీ సెక్రటరీ కొండా విజయ్‌కుమార్‌కు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ట్రాటజీ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ సుహాస్ నల్లచెరు, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ సందీప్ నల్లచెరులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

శేకర్ (ఫైల్)

శేరిలింగంపల్లి, డిసెంబర్ 13: యువకుడు అదృశ్యమైన ఘటన గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి బౌల్డర్‌హిల్స్‌లో వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న కెంగుర రామకృష్ణ కుమారుడు కెంగుర శేఖర్ (16), గాజులరామారంలో విద్యనభ్యసిస్తున్నాడు. కాగా ఈనెల 5న నానక్‌రాంగూడకు వచ్చిన శేఖర్ తిరిగి గాజులరామారం వెళ్లి తిరిగి రాలేదు. అదే రోజు సాయంత్రం 8 గంటలకు శేఖర్ ఫోన్ మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై లభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు రామకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కనకదుర్గ అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజలు

బాలానగర్, డిసెంబర్ 13: ఫతేనగర్ డివిజన్ పరిధి జవహర్‌నగర్ కాలనీలోని కనకదుర్గాదేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆలయ పూజారి దోర్భలకాశీనాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన, పసుపుబొట్టు, గాజుల అలంకరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఎన్నిక

జేఎన్‌టీయూహెచ్ జేఏసీ నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో చైర్మన్ బొట్ల భిక్షపతి

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 13: జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జేఏసీ చైర్మన్ బొట్ల భిక్షపతి తెలిపారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జేఏసీ రాష్ట్రస్థాయి నేతల పాల్గొని నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకునారు. రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రొఫెసర్‌లు మురళీధర్మన్, చీఫ్ అడ్వైజర్ విజయ్‌మోహన్, వైస్ చైర్మన్‌గా అంబటి తేజ, ప్రెసిడెంట్‌గా బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దాస్యం విక్రాంత్, జనరల్ సెక్రటరీ కె.దిలీప్, వైస్ ప్రెసిడెంట్‌లుగా పి.సుకుమార్‌రెడ్డి, టి.తేజ, ఏ.రాజ్‌కుమార్, వి.సంజయ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కె.సాయిభరవి, సెక్రటరీలుగా యు.శ్రావన్, ఆర్.శివాజీ, జాయింట్ సెక్రటరీలుగా కె.శ్రీకాంత్, టి.నయాన్‌సింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.రాములు, వి.ప్రణవ్, సాయిశరత్, ఆల్యూమ్ని ట్రస్టీ డి.స్వరూప్ రాజా, మెంబర్స్‌గా యండీ.ముజాఖ్, యం.యశ్వంత్, లీగల్ అడ్వైజరీలు డి.శ్రీకాంత్, చైతన్యయాదవ్, సలహాదారులుగా గంధం రాములు, రాజేశ్‌ఖన్నా, బి.సిద్ధార్థ్, డి.శ్రీనివాస్‌నాయక్, కె.రవీందర్, పి.వై.రమేశ్, ఐనేనీ సంతోష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ భిక్షపతి మాట్లాతుతూ... జేఏసీ కమిటీ చైర్మన్‌గా రెండోసారి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ఆరోగ్యం

కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటయ్య

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 13: ధ్యానంతో మానసిన ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రిన్సిపాల్ వెంకటయ్య అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హర్ట్‌ఫుల్‌నెస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే పరీక్షల్లో మంచి మార్కుల సాధించవచ్చన్నారు. మానసిన ఆరోగ్యం కోసం ధ్యానం చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డెకరేషన్ గోదాంలో చెలరేగిన మంటలు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 13: డెకరేషన్ గోదాంలో మంటలు చెలరేగిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి శివశివాని విద్యాసంస్థల వెనకాల ఉన్న డెకరేషన్ గోదాం పక్కన ఉన్న గడ్డిని తగులబెడుతుంటే ప్రమాదవశత్తు నిప్పులు ఎగిసిపడి గోదాంలో పడ్డాయి. దీంతో గోదాంలో ఉన్న సామగ్రికి తగలబడటంతో పెద్ద ఎత్తున పొగలతో కూడిన మంటలు చెలరేగాయి. స్థానికులు భయాందోళనలకు గురై వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందివ్వగా.. ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు.

యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలి

బైరు నాగరాజుగౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 13: యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని సంరక్షించాలని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలను వర్సిటీలే చేపట్టాలని అన్నారు. వర్సిటీలలో ఎన్నో ఏళ్లుగా అధ్యాపక భర్తీ చేయకపోవడంతో ఖాళీల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ఇంకా జాప్యం చేస్తే వర్సిటీల్లో నాణ్యమైన ఉన్నత విద్య అందించే అవకాశం ఉండదని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కోర్సుల సిలబస్‌లో మార్పులు చేయాలని అధికారులు నిర్ణయించారని గుర్తు చేశారు. అందుకే తక్షణమే వర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుతూ అధ్యాపక భర్తీని ఆయా యూనివర్సిటీలే చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

డీఈకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్, డిసెంబర్ 13: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నూతనంగా విద్యుత్ కేబుళ్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మార్చాలని విద్యుత్ శాఖ డీఈ శ్యామ్ కుమారును శుక్రవారం కార్పొరేటర్ సబీహాబేగం మర్యాదపూర్వకరంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న ఎండాకాలంలో విద్యుత్ వినియోగం పెరగనున్న నేపథ్యంలో, పాత ట్రాన్స్‌ఫార్మర్లపై ఎక్కువగా లోడ్ పడటంతో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని.. నూతన కేబుళ్లు, ట్రాన్స్‌ఫార్మలు ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి: ప్రొఫెసర్ జి. నరేశ్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 13: విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నరేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమాజానికి అవసరమయ్యే పరిశోధనల అవసరం ప్రస్తుత కాలంలో ఎంతగానో ఉందని చెప్పారు. అసోసియేషన్ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్ జియోఫిజిసిస్ట్స్ (ఏఈజీ) స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా 46వ వార్షిక సమ్మేళనం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ జియోఫిజిక్స్ విభాగంలో 'జియో ఎక్స్‌ప్లోరేషన్ ఫర్ క్రిటికల్ మినరల్స్ అండ్ ప్రీషియస్ మెటల్స్'పై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. జియోఫిజిక్స్ విభాగం, సెంటర్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ జియోఫిజిక్స్, ఏఈజీ సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఏఈజీ ఉపాధ్యక్షుడు, జియోఫిజిక్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ వీరయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ నరేశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సదస్సుకు హాజరైన ప్రముఖ జియోఫిజిస్ట్‌లను ప్రత్యక్షంగా కలిసి వారితో మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకునే అవకాశం దక్కుతుందని చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులకు విద్య, పరిశోధన ప్రయత్నాలకు మార్గనిర్దేశం దొరుకుతుందన్నారు. తద్వారా వారి విద్యా విషయిక పరిజ్ఞానం పెరిగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రొఫెసర్ వీరయ్య మాట్లాడుతూ సదస్సు లక్ష్యాలను వివరించారు. 1974లో ఏఈజీ ప్రారంభమైందని గుర్తు చేశారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, వాటి నుంచి బయటపడి, స్వర్ణోత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు.

శ్రీశైలంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పూజలు

దుండిగల్, డిసెంబర్ 13: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు శుక్రవారం శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోవులకు గ్రాసం తినిపించారు.

కేంద్ర మంత్రి రాందాస్ అటోలేకు దివ్యాంగుల వినతి

కేంద్ర మంత్రి రాందాస్ అటోలేను దివ్యాంగులు కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం నరగంలోని కంటోన్మెంట్‌లో జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న కేంద్రం మంత్రిని ఆలిండియా డిజేబుల్ రైట్స్ ఫోరం అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో దివ్యాంగులు కలిసి శాలువాతో సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం న్యూశక్తి దివ్యాంగుల సంస్థ అధ్యక్షుడు వేల్పుగొండ వెంకటస్వామి, చిరంజీవి, లక్ష్మిపతి, ఆనంద్, భ్రమరాంబ, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 13

స్వాతంత్ర్య సమరయోధులు, సీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపనలో ప్రముఖులు, కీర్తిశేషులు నీలం రాజశేఖర్‌రెడ్డి 30 వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన విగ్రహానికి పూజ మాల వేసి నివాళులర్పించిన ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, భారత మహిళా సమాఖ్య ఏఐటీయూసీ, మాజీ కార్యదర్శి బీవీ విజయలక్ష్మి, ఫౌండేషన్ సెక్రటరీ చెన్నమనేని వెంకటేశ్వరరావు తదితరులు. – మాదాపూర్, డిసెంబర్ 13

తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా నియమితులైన కొండ విజయ్ కుమార్‌ను శుక్రవారం చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియం క్రీడల శిక్షకులు, క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కేక్‌ను కట్‌చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు లక్ష్మణ్, మహేశ్, నవీన్, శ్రీకాంత్, వెంకటేశ్, ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు. – కొండాపూర్, డిసెంబర్ 13

రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ డెవలప్మెంట్ సదస్సు

సదస్సులో పాల్గొన్న వాణిదేవి, తదితరులు

కొండాపూర్, డిసెంబర్ 13: మాదాపూర్‌లోని వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (డీఎస్ఐఆర్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ నిపుణులు, పరిశోధకులు, వివిధ కళాశాలల ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొని ఔషధ శాస్త్రాల్లోని నూతన ఆవిష్కరణలు, పరిశోధనల అభివృద్ధిపై సహకారం, ఫార్మసీ వృత్తి పెంపొందించడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ సురభి వాణీదేవి, కళాశాల డైరెక్టర్ అజిత, తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు సహకరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ సీఐ వెంకటేశ్వర్‌రావును కలిసి సన్మానం చేసిన కేపీహెచ్‌బీ కాలనీ ఆటోడ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 13: సమాజంలో నేరాల నియంత్రణకు ఆటో డ్రైవర్స్ సహకరించాలని కేపీహెచ్‌బీ కాలనీ సీఐ వెంకటేశ్వర్‌రావు, ట్రాఫిక్ సీఐ జానయ్యలు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ ఆటో డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్(ఏఐటీయూసీ) నూతన కార్యవర్గ సభ్యులు కేపీహెచ్‌బీ కాలనీ సీఐ, ట్రాఫిక్ సీఐలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. నిబంధలను అత్రికమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా కాలనీలు, బస్తీల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అంకాల శ్రీరాములు, అధ్యక్షుడు గజ్జల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నోమేశ్, కోశాధికారి కృష్ణ, ఉపాధ్యక్షులు శేఖర్‌రెడ్డి, బాలు, శ్రీనివాస్ రావు, యుగేందర్, నరేశ్, మారుతి, రామారావు, జాయింట్ సెక్రటరీ సర్వేశ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.